ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 29 -11-2024 | జనరల్ | 1

# పదో తరగతి విద్యార్థులకు బిగ్ అలర్ట్.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 28:** రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.



ఫుడ్ పాయిజన్ ఇన్సిడెంట్స్‌పై రేవంత్ సర్కార్ సీరియస్.. టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు..

2లో



ప్రియురాలితో సహజీవనం చేసిండు... 40 ముక్కలుగా నరికిండు... ఎందుకంటే..!

3లో



బంగ్లాదేశ్‌లో హైటెన్షన్.. ప్రధాని మోడీతో జై శంకర్ కీలక భేటీ..



3లో

# పచ్చళ్ల ప్రియులకు గుడ్ న్యూస్....

- ఒక్కసారి టేస్ట్ చేస్తే అస్సలు వదలరు..
- గరం గరం అన్నం.. మామిడి కాయ తొక్కు.. ఆ కిక్కే వేరు..
- అన్నీ హోం, హ్యాండ్ మేడ్
- పటేల్ నగర్ చౌరస్తాలో అందుబాటులోకి ఆర్డీ పికిల్స్ పాయింట్




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 18 :**

కొంతమందికి పచ్చడి మెతుకులంటే చాలా ఇష్టం. అలాంటి వారికి పచ్చడి లేనిదే ముద్ద దిగదు. గరం గరం అన్నంలో పచ్చళ్ళు వేసుకొని తింటే ఆ టేస్టే వేరు. మనం తినే ఆహారంలో ఎన్ని రకాల కూరలు ఉన్నా సరే అంచుకు పచ్చడి ఉండాల్సిందే. వాటి రుచి అలాంటిది మరి. మరి కొంతమందికి పచ్చళ్ళు తింటుంటే చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తుంటాయి. అయితే వివిధ ప్రాంతాల్లో పచ్చళ్ళలో అనేక రకాలుగా ఉంటాయి. మామిడి కాయ, నువ్వు మామిడికాయ, మిక్స్ డు విజిటేబుల్, నిమ్మ, ఉసిరికాయ, టమాటా, గోంగూర, పండు మిర్చి ఇలా అనేక రకాలుగా ఉంటాయి. ఇప్పుడు మార్కెట్‌లో కూడా వివిధ రకాల పచ్చళ్ళు అందుబాటులోకి వస్తున్నాయి. వివిధ ప్రాంతాల వారు వారి పద్ధతిలో ఈ పచ్చళ్ళను తయారు చేస్తుంటారు. వెజ్ లో ఇలా అన్ని రకాల పచ్చళ్ళు లభిస్తున్నాయి. మనం తెలుగు రాష్ట్రాల్లో తయారయ్యే వివిధ రకాల పచ్చళ్లను రుచి చూసి ఉంటాం. కానీ ఇప్పుడు అమ్మమ్మ, నానమ్మ వారి చేతులతో చేసే పక్కా హైదరాబాద్ వాసులు ఇష్ట పడే రుచిలో ప్రత్యేకంగా తయారు చేసిన హోంమేడ్, హ్యాండ్ మేడ్ పచ్చళ్ళు మన అంబర్ పేటలో అందుబాటులోకి వచ్చాయి.

**పచ్చళ్ల అడ్డాగా.... పటేల్ నగర్ చౌరస్తా...**

అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో ఇటీవల ఆర్డీ ఫుడ్స్ అండ్ పికిల్స్ పాయింట్ పేరిట షాపు ఏర్పాటు చేశారు. ఇందులో మ్యాంగో పికిల్, నువ్వు మ్యాంగో పికిల్, మ్యాంగో గార్లిక్ పికిల్, మిక్స్ డ్ వెజిటేబుల్ పికిల్ (కూరగాయల పచ్చడి), లెమన్ పికిల్, పండు మర్చి పికిల్, చింతకాయ పికిల్, ఉసిరి కాయ పికిల్, గోంగూర పికిల్ తో పాటు షుగర్ వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన కాకరకాయ పచ్చడి ఇలా అన్ని రకాల పికిల్స్ హోం మేడ్ మాత్రమే లభిస్తాయి. నాణ్యతలో ఏ మాత్రం రాజీ పడకుండా ప్రత్యేకంగా తయారు చేయడంతో ఇప్పటి వరకు ఇవి కొనుగోలు చేసిన వారు మస్తు టేస్టీగా ఉన్నాయంటున్నారు. నాణ్యమైన నూనె, నాణ్యమైన అల్లం ఎల్లిగడ్డ పేస్ట్, వర్జినల్ మసాలా దినుసులతో తో పాటు స్వచ్ఛమైన పదార్థాలను ఉపయోగించి ఏడాది పాటు నిల్వ ఉండేలా ఈ పచ్చళ్ళను తయారు చేస్తున్నారు.




**కారం పొడులు కూడా ఇక్కడ ప్రత్యేకం..**

**గరం గరం అన్నంల కొంచెం నెయ్యి వేసి తింటే... వావ్ అనాల్సిందే...**

కంచంలో విందు భోజనం ఉన్నా.. కారం పొడులను చూస్తే చాలా మందికి అలా ప్రాణం లేచిస్తోంది. గరం గరం అన్నంలో కాస్త కారం పొడి వేసుకుని, మరి కాస్త నూనె లేదా నెయ్యి వేసుకుని తింటుంటే ఆ ఫీలింగ్ వేరే లెవల్. అయితే.. కారంపొడి ప్రిపేర్ చేయడం ఒక ఆర్ట్. వీటిని ఇంట్లో తయారు చేయాలని చూస్తే.. చాలా మందికి సాధ్యం కాదు! .. అలా కారం పొడుల ప్రియుల టేస్ట్ ను దృష్టిలో ఉంచుకుని ఎండుమిర్చి, శనగపప్పు, మినపప్పు, కొబ్బరి ముక్కలు, వెల్లుల్లి, జీలకర్ర, కరివెపాకు వంటి ఎన్నో మిశ్రమాలతో హోం మేడ్‌గా తాయారు చేసిన నల్లకారం, కంది కారం, పుట్నాల కారం, పల్లికారం, కొత్తి మీర కారం, కరవె పాకు, పూదీన కారం, నువ్వుల కారం, అవిసగింజల కారం, మునుగాకు కారం, ఎల్లిపాయ కారం, కాకర కాయ కారం తదితర 13 రకాల కారం పొడులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.



**క్వాలిటీలో నో కాంప్రమైజ్..కానీ అగ్వ ధర: రత్న దేవి, ఆర్డీ పికిల్స్ పాయింట్ నిర్వహకురాలు**

పచ్చళ్ల ప్రియులకు అన్నీ హోమ్ మేడ్ పికిల్స్ రుచి చూపించేందుకు అంబర్ పేట పటేల్ నగర్ చౌరస్తాలో ఆర్డీ పికిల్ పాయింట్ ఏర్పాటు చేశాం.. ఓపెన్ చేసిన అతి కొన్ని రోజుల్లోనే ప్రజల నుంచి ఊహించని రెస్పాన్స్ రావడం హ్యాపీగా ఉంది. ప్రతి రోజూ వందకు పైగా కస్టమర్లు కొనుగోలు చేస్తున్నారు. క్వాలిటీలో ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా వంద శాతం నాణ్యమైన నూనెలతో పాటు మసాల పదార్థాలు ఉపయోగించి తయారు చేస్తున్నాం... వీటితో పాటు వంద శాతం అల్లం ఎల్లిగడ్డ పేస్ట్ ప్రత్యేకం కాగా .. గుంటూరు కారం పౌడర్ , పసుపు పౌడర్, ధనియ పౌడర్, ఎల్లిగడ్డ కారం, గరం మసాలా పౌడర్, చింపండు తదితర ఆహార పదార్థాలు నంబర్ వన్ క్వాలిటీతో విక్రియిస్తున్నాం.. ఇక ధరల విషయానికి వస్తే మన అంబర్ పేటలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని హోల్ సేల్ మార్కెట్ ధరల కంటే అగ్గువ ధరలకే విక్రయిస్తున్నాం... మార్కెట్లో కిలో రూ.450 నుంచి 550 వరకు విక్రయించే విజిటేబుల్ పచ్చళ్లు అన్నీ కేవలం రూ.320 కే కిలో చొప్పున ఇక్కడ విక్రయిస్తున్నాం.. అవి కూడా కిలో, అద్దకిలో, పావు కిలో బరువుగల పచ్చళ్లను కస్టమర్ల కళ్ల ముందే నీట్ గా జార్ లలో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నాం..ఒక్క సారి విజిట్ చేసి మా పచ్చళ్ల రుచి చేస్తే అస్సలు వదలరు..ఇది మాత్రం మేమిచ్చే హండ్రెడ్ పర్సెంట్ గ్యారెంటీ.....

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ


ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 29 -11-2024




## భారతీయ సంస్కృతి ప్రపంచం మొత్తం కనిపిస్తుంది..
# వీడియో పంచుకున్న ప్రధాని మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 28:** ప్రధాని నరేంద్ర మోదీ గురువారం తన విదేశీ పర్యటనలకు సంబంధించిన కొన్ని ప్రత్యేక చిత్రాల ద్వారా రూపొందించిన వీడియోను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పంచుకున్నారు. ఈ వీడియోను పంచుకుంటూ.. ప్రధాని మోడీ క్యాప్షన్‌లో " భారతీయ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది!.. నేను ఎక్కడికి వెళ్లినా, నా దేశ చరిత్ర, సంస్కృతి పట్ల నాకు అపారమైన ఉత్సాహం కనిపిస్తుంది. ఈ ఉత్సాహం చూస్తుంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది." అని రాసుకొచ్చారు. భారతదేశ చరిత్ర, సంస్కృతి పట్ల ప్రపంచవ్యాప్త ఉత్సాహం మనందరికీ ఎంతో గర్వకారణమని ప్రధాని మోదీ రాశారు. గత కొన్నేళ్లుగా నేను ప్రపంచంలోని ఏ మూలకు వెళ్లినా తమ దేశ సంస్కృతిపై ప్రజల అపారమైన ప్రేమను చూడటం గొప్ప అనుభూతిని కలిగిస్తుందని మోదీ తెలిపారు.

## ఫుడ్ పాయిజన్ ఇన్సుడెంట్స్ పై రేవంత్ సర్కార్ సీరియస్...
# టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 28:** రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ అవుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో.. రేవంత్ రెడ్డి సర్కార్ సీరియస్ యాక్షన్‌లోకి దిగింది. పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులకు పెట్టే ఫుడ్ క్వాలిటీపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. ఫుడ్ పాయిజన్ ఘటనలపై నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలు కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కలెక్టర్లకు సీఎం శాంతి కుమారి కీలక ఆదేశాలు జారీ చేశారు.

**ఫుడ్ పాయిజన్ ఘటనలపై టాస్క్ ఫోర్స్ కమిటీలు**

తెలంగాణలోని గురుకులాలు, పాఠశాలల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగులోకి వస్తుండటం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. కుమురం భీ ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన శైలజ అనే విద్యార్థిని ప్రాణాలు కోల్పోవటం.. నారాయణపేట జిల్లాలోని మాగనూరు పాఠశాలలో వారం రోజుల వ్యవధిలోనే మూడుసార్లు ఫుడ్ పాయిజన్‌లో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురికావటం ప్రస్తుతం ఆందోళనకరంగా మారింది. అయితే.. ఈ ఘటనల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచే కాకుండా విపక్షాల నుంచి కూడా తీవ్రస్థాయిలో ఆందోళనలు వ్యక్తమవుతుండటంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీరియస్ యాక్షన్‌లోకి దిగింది. ఇందులో భాగంగానే.. పాఠశాలల్లో పెడుతున్న ఫుడ్ క్వాలిటీపై స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించగా.. ఫుడ్ పాయిజన్ ఘటనలకు సంబంధించిన కారణాలను తేల్చేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే.. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్‌సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. ఈ కమిటీ సభ్యులు.. గురుకులాలు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార నాణ్యతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగులోకి వచ్చినప్పుడు.. కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను కూడా రేవంత్ రెడ్డి సర్కారు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో పాఠశాల హెడ్ మాస్టర్‌తో పాటు, ఇద్దరు సిబ్బంది కూడా ఉండనున్నారు.

ఈ ఫుడ్ సేఫ్టీ కమిటీలు.. వంట చేసే ముందు కిచెన్‌ను నిశితంగా పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వంటయ్యాక కూడా అధికారులు క్వాలిటీ చెక్ చేయాల్సి ఉంటుంది. ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.

# తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉంది: కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 28:** రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉందంటూ ఎద్దేవా చేశారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటేభాయ్ కోసం కలిసి పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలని, అంతా కలసికట్టుగా పనిచేయాలని ప్రధాని మోదీ ఆ పార్టీ ఎంపీలకు సూచించిన విషయం తెలిసిందే. ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'కలిసికట్టుగానే పని చేస్తున్నారు మీ కమలంనేతలు. కాంగ్రెస్ నేతలతో కలిసిపోయి మరీ పని చేస్తున్నారు. చోటేభాయ్ కు వ్యూహకర్తగా.. కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పని చేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటే భాయ్ కోసం కలిసి పని చేస్తున్నారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదంటారు, మూసి కావాలంటారు, ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా.. చప్పట్లు కొడతారు. తెలంగాణలో వారి చేతిలోనే కమలం ఉంది.. జాగ్రత్తగా.. భద్రంగా!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , నవంబర్ 28:** 45: జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పలువురు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 28:** 46: మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమం అంబర్ పేట అలీకేఫ్ వద్ద గల పూలే విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు జి.ఆనంద్ గౌడ్, వినోద్ యాదవ్, నాగభూషణం చారి, అచ్చిని రమేష్, వెంకటస్వామిగౌడ్, కేసరి నర్సింగ్ యాదవ్, నవీన్ రెడ్డి, దయాకర్ యాదవ్, కృష్ణముదిరాజ్, మైలారం రాజు, సీహెచ్ కృష్ణ, రాంచెందర్ గుప్త, పెంటం రాజు, తిరుపతిగుప్త తదితరులు పాల్గొన్నారు.

## గురివింద గింజ తరహాలో
# బీఆర్ఎస్ తీరు..
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 28:** గురివింద గింజ తరహాలో బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్నదని, ఎవరికి ఎవరు దోస్తులనేది తెలంగాణ సమాజానికి తెలిసిపోయిందని కేంద్ర బొగ్గు, గణుల శాఖమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారిని కాంగ్రెస్ లోకి.. చేతి గుర్తుపై గెలిచిన వారిని గులాబీ పార్టీలోకి పంపించుకుని.. మంత్రిపదవులు తీసుకున్నప్పుడు.. ఎవరు? ఎవరితో కలిసినట్లో కేటీఆర్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. అలాగే మేం గిల్లినట్లు చేస్తాము.. మీరు ఏడ్చినట్లు చేయండన్న తెరచాటు ఒప్పందంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అనుసరించిన మోసపూరిత విధానాలనే ఇవాళ కాంగ్రెస్ కాపీ కొట్టి ఏడాదిగా అనుసరిస్తున్న మాట వాస్తవం కాదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.



## ప్రజాపాలన విజయోత్సవాలు...
# షెడ్యూల్ రిలీజ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 28:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి ఏడాదికాలం పూర్తవుతున్న సందర్భంగా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది పాలనా కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే ఈ ఉత్సవాల ప్రధానోద్దేశం. డిసెంబర్ 1 నుంచి ప్రజాపాలన విజయోత్సవాల షెడ్యూల్ ఖరారు చేసింది ప్రభుత్వం. డిసెంబర్ 1న 26 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల కు శంకుస్థాపన కార్యక్రమాలు చేయనున్నారు. డిసెంబర్ 2న రాష్ట్రంలో 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారా మెడికల్ కాలేజీలను ప్రారంభించనున్నారు. అలాగే డిసెంబర్ 1 నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఇక ముగింపు ఉత్సవాలను మరింత గ్రాండ్ గా జరిపేందుకు సర్కార్ సన్నద్ధం అవుతోంది. డిసెంబర్7వ తేదీన ట్యాంక్ బండ్ మీద, 8న సచివాలయంలో, 9న నెక్లెస్ రోడ్ వేదికగా, ముగింపు సభలు జరపనున్నారు. చివరి రోజైన డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఆయా కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి , ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులు అంతా హాజరు కానుండగా.. ముఖ్య అతిథులుగా ఏఐసీసీ పెద్దలు, రాహుల్ గాంధీ హాజరు కానున్నారని సమాచారం.

## కలెక్టర్ పై వ్యాఖ్యల ఎఫెక్టు.. కేటీఆర్‌పై
# ఐపీఎస్ అధికారుల సంఘం ఫైర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 28:** సిరిసిల్ల కలెక్టర్ ను ఉద్దేశించి మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఐపీఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని, సివిల్ సర్వీస్ అధికారిపై ఆయన చేసిన విమర్శలు ఆయన విశ్వసనీయతను ప్రశ్నించే విధంగా ఉన్నాయని తప్పుబట్టింది. సిరిసిల్ల కలెక్టర్ కు అండగా నిలుస్తామని పేర్కొంది. కలెక్టర్ విధులను రాజకీయంగా వక్రీకరించడం సరికాదని ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థలపై చెడు ప్రభావాన్నిచూపుతాయని పేర్కొంది. కేటీఆర్ తన ఆరోపణలు వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరింది. సివిల్ సర్వీస్ అధికారుల గౌరవాన్ని కాపాడటానికి తాము అండగా నిలబడతామని స్పష్టం చేసింది.

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్...
# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 28:** తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. విభజన హామీలలో ఇది కూడా ఉంది. ప్రస్తుతం కాజీపేటలో ఉన్న ఓవర్ హాలింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

అప్‌గ్రేడ్ చేయాలని గత ఏడాది జులై 5న దక్షిణ మధ్య రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లేఖ రాసింది. అప్ గ్రేడ్ చేసిన యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌లను తయారు చేసేందుకు అనుగుణంగా యూనిట్‌ని అభివృద్ధి ఈ ఏడాది సెప్టెంబర్ 9న రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ


ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 29 -11-2024



# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు.. నష్టపోయిన సెన్సెక్స్



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, నవంబర్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలను మూటకట్టుకున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అనుసరించనున్న విధానాలు, వాణిజ్య యుద్ధ భయాలు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నెలకొన్న అనిశ్చితి మార్కెట్ల పతనానికి కారణమయింది. ఐటీ స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడి కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది.గురువారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,190 పాయింట్లు నష్టపోయి 79,043కి దిగజారింది. నిఫ్టీ 360 పాయింట్లు కోల్పోయి 23,914కి పడిపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ లో ఇన్ఫోసిస్ (-3.46%), మహీంద్రా అండ్ మహీంద్రా (-3.36%), బజాజ్ ఫైనాన్స్ (-2.84%), అదానీ పోర్ట్స్ (-2.73%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ టాప్ లూజర్లుగా ఉన్నాయి.

## జైలు నుంచి రిలీజైన ఖైదీ.. గేటు ముందే డ్యాన్స్. అసలు విషయం ఏందంటే..?




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 28:** జైలు నుంచి విడుదలైన ఆనందంలో ఓ ఖైదీ జైలు బయట గేటు ముందే డ్యాన్స్ చేశాడు. అది చూసిన స్థానికులు, జైలు సిబ్బంది సైతం ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో తాజాగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ విచిత్ర సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్‌లో చోటు చేసుకుంది.. ఓ యువకుడు రూ. 1,000 ఫైన్ కట్టని కారణంగా అతడిని జైలులో పెట్టారు. తాజాగా అతడు విడుదలయ్యాడు. జైలు నుంచి బయటకు రాగానే సదరు యువకుడు ఆనందంగా డ్యాన్స్ చేశాడు. జైలు సిబ్బంది కూడా అతడిని ఉత్తేజపరుస్తూ చప్పట్లు కొట్టారు. జైలు ముందే డ్యాన్స్ చేస్తున్న యువకుడి పేరు శివ నగర్‌గా చెబుతున్నారు. డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో యూపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టు అతనికి ఏడాది జైలు శిక్ష విధించింది. రూ. 1000 జరిమానా విధించారు. కానీ, శివుడు అనాథ కావడంతో అతని కేసును వాదించడానికి కూడా ఎవరూ లేరు. దాంతో జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషితో ఎట్టకేలకు విడుదలయ్యారు. అతనితో పాటు మరో ఖైదీ కూడా విడుదలయ్యాడు. కొన్ని సంస్థలు జరిమానాను జమ చేశాయి. ఆ తర్వాత అతను జైలు నుండి బయటకు వచ్చాడు. రెండో ఖైదీ అన్ను గిహార్, అతనికి నెల రోజుల క్రితం బెయిల్ వచ్చింది. కానీ ఎవరూ అతని బెయిల్ తీసుకోలేదు. దాని వల్ల అతను కూడా లోపలే ఉన్నాడు. ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాలను ఉటంకిస్తూ అతన్ని జైలు నుండి విడుదల చేశారు.

## 90 మిస్సైళ్లు, 100 డ్రోన్లతో అటాక్ చేశాం: పుతిన్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 28:** ఉక్రెయిన్‌పై బుధవారం రాత్రి రష్యా అటాక్ చేసింది. సుమారు 90 క్షిపణులు, 100 డ్రోన్లతో .. గత రాత్రి ఉక్రెయిన్‌పై దాడి చేశామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. బ్రిటన్, అమెరికా ఆయుధాలతో ఉక్రెయిన్ దాడి చేసిన నేపథ్యంలో.. తాము ప్రతిదాడికి దిగినట్లు పుతిన్ వెల్లడించారు. ఉక్రెయిన్‌లో టార్గెట్లను సెలెక్ట్ చేసుకుని దాడి చేస్తున్నట్లు చెప్పారు. అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ విషయాన్ని అంగీకరించారు. క్షిపణులు, డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు ఆయన ఒప్పుకున్నారు. లుటస్కీ, వోలిన్ పట్టణాలపై భీకర దాడి జరిగింది. ధ్వంసమైన ప్రదేశల్లో ఫైర్‌ఫైటర్లు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను టార్గెట్ చేయడం వల్ల వోలిన్ ప్రాంతంలో సుమారు రెండు లక్షల మంది విద్యుత్తు సరఫరాకు దూరం అయ్యారు. కొత్తగా డెవలప్ చేసిన ఓరెష్నిక్ బాలిస్టిక్ క్షిపణితో ఉక్రెయిన్‌పై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా పుతిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం భారీ సంఖ్యలో ఆ క్షిపణులను రష్యా తయారు చేస్తున్నది. అణు సామర్థ్యం కలిగిన ఆ క్షిపణి.. ధ్వని కన్నా 10 రెట్ల అధిక వేగంతో ప్రయాణించగలదు.

## జారండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం.. హాజరైన రాహుల్.. మమత.. కేజ్రీవాల్..ఖర్గే



**ఇయ్యాల్టి న్యూస్, జారండ్, నవంబర్ 28:** జారండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. జారండ్ 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణం చేశారు. గవర్నర్ సంతోష్ కుమార్ గాంగ్వార్.. హేమంత్‌తో ప్రమాణం చేయించారు. కేవలం హేమంత్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఇండియా కూటమి నేతలంతా హాజరయ్యారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, సతీమణి సునీతా కేజ్రీవాల్, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, శరద్ పవార్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే. శివకుమార్, తదితర నేతలంతా హాజరయ్యారు.

# ప్రియురాలితో సహజీవనం చేసిండు... 40 ముక్కలుగా నరికిండు... ఎందుకంటే..!

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, నవంబర్ 28 :** జారండ్‌లో దారుణం వెలుగుచూసింది. రాంచీలో లైవ్-ఇన్ పార్టనర్ హత్య కేసులో అనేక కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. హత్యకు ముందు తన ప్రియురాలిపై అఘాయిత్యానికి ఒడిగట్టి, ఆపై కండువాతో ఆమె గొంతు బిగించి హత్య చేశాడు. పట్టుబడకుండా ఉండేందుకు మృతదేహాన్ని 40 ముక్కలుగా నరికేశాడు. ముక్కలను సంచిలో తీసుకువెళ్లి అడవిలో పాతిపెట్టాడు. ఇక అక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా తన భార్య, కొడుకు నివసించే బెంగళూరులోని తన ఇంటికి తిరిగి వచ్చాడు నిందితుడు.

అయితే మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు మర్డర్ మిస్టరీని ఛేదించారు. నవంబర్ 24న జారండ్‌లోని రాంచీలో అస్థిపంజరం లభ్యమైంది. నిజానికి, ఒక కుక్క తన నోటిలో మానవ చేయితో తిరుగుతోంది. ఇది చూసిన స్థానికులు కుక్క చేయి తెచ్చిన ప్రదేశానికి వెళ్లారు. ఆ ప్రదేశంలో



మట్టిని తొలగించడంతో అక్కడ ఒక మానవ శవం పడి ఉంది. అది కూడా ముక్కలుగా నరికివేసి ఉండటంతో స్థానికులు షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అక్కడ లభించిన మహిళ ఆధార్ కార్డు ఉన్న బ్యాగ్ ఆధారంగా సాంకేతిక నిఘా సహాయంతో పోలీసులు ఈ కేసును ఛేదించారు. ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించారు. అయితే తనకు, తన స్నేహితురాలికి ఏడాదిన్నరగా ఎఫైర్ ఉందని నిందితుడు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. ఆ తర్వాత వేరే పెళ్లి చేసుకున్నానని, దాన్ని తన ప్రియురాలు వ్యతిరేకించడంతో ఆమెను చంపానన్నాడు.

పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు ఆమె శవాన్ని 40 ముక్కలుగా నరికివేసినట్లు పోలీసుల ముందు అంగీకరించాడు. జరియాగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగవాన్ పంజ్ టోంగ్రీలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.

జోజోదాగ్ గ్రామానికి చెందిన నరేష్ భెంగ్రా అనే వ్యక్తి గంగి అనే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు.

# బంగ్లాదేశ్‌లో హైటెన్షన్.. ప్రధాని మోడీతో జై శంకర్ కీలక భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ నవంబర్ 28 :** బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవ పరిచారనే ఆరోపణలపై ఇస్కాన్ ప్రచారకర్త చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును ఢాకా ఎయిర్ పోర్టులో పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఆ దేశ హిందువులపై జరుగుతున్న దాడులు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కీలక పరిణామం జరిగింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ సమావేశం అయ్యారు. పొరుగు దేశంలోని పరిస్థితులపై ఈ భేటీలో ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు బంగ్లాదేశ్‌తో పాటు పొరుగు దేశాలతో భారత్ సంబంధాలపై శుక్రవారం జైశంకర్ పార్లమెంట్‌లో వివరించనున్నారు. ఇక, ఇస్కార్ ప్రచారకర్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు నేపథ్యంలో ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు అక్కడి కోర్టు ఒప్పుకోలేదు. దీంతో పలు హిందూ, మైనార్టీ సంఘాలు అక్కడ పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాయి. ఈ క్రమంలో ఓ యువ లాయర్ సైతం ప్రాణాలు కోల్పోయారు. దీంతో అక్కడ మరింత ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీన్ని బంగ్లాదేశ్ తాత్కాలిక






ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై కొనసాగుతున్న దాడులను ప్రపంచ దేశాధినేతలు ఇప్పటికే పలుమార్లు ఖండించారు.

# అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి బాలిస్టిక్ క్షిపణి పరీక్ష



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 28:** భారత్‌కు చెందిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి కే4 బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారు. విశాఖ తీరంలో భారత నౌకాదళం దీనిని నిర్వహించిందని రక్షణ రంగ అధికారులు చెప్పారు. అరిఘాత్ నుంచి కే4 క్షిపణిని పరీక్షించడం ఇదే మొదటిసారి. 3,500 కిలో మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించేలా మంగళవారం నిర్వహించిన ఈ ప్రయోగం యొక్క ఫలితాలను విశ్లేషిస్తున్నారు. ఐఎన్ఎస్ అరిఘాత్‌ను రెండు నెలల క్రితమే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఐఎన్ఎస్ అరిహంత్ మాదిరిగానే అరిఘాత్ నిర్మాణాన్ని కూడా తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకల స్థావరం విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులోని 'షిప్ బిల్డింగ్ సెంటర్'లో 2011 డిసెంబరులో చేపట్టగా.. తొలిదశ నిర్మాణం తర్వాత 2017 నవంబర్ 19న జల ప్రవేశం చేసింది.

ఆ తర్వాత అంతర్గత విభాగాల పరికరాల బిగింపు, ఆధునిక టెక్నాలజీతో రాడార్ వ్యవస్థ, ఆయుధ సంపత్తిని సమకూర్చడం లాంటి కీలక పనులన్నింటినీ కంప్లీట్ చేశారు. అయితే, ప్రపంచంలోనే బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించ గల అణు జలాంతర్గాములు కలిగి ఉన్న దేశాల్లో భారతదేశం ఆరోది. ఇక, భారత్ కంటే ముందు అమెరికా, రష్యా, యూకే, ఫ్రాన్స్, చైనా ఉన్నాయి. అలాగే, ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే కే-15, కే-4 క్షిపణులను కూడా భారత్ ప్రస్తుతం అభివృద్ధి చేస్తుంది. చైనాను దృష్టిలో ఉంచుకొని 3500 కిలో మీటర్ల దూరంలోని టార్గెట్ లను ఈజీగా ఛేదించేలా వాటిని రూపొందిస్తున్నట్లు రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు.

## కుదిరిన మహారాష్ట్ర కేబినెట్.. ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులంటే..?



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 28:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత సీఎం పదవి కోసం ప్రతిష్టంభన ప్రస్తుతం ఓ కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తుంది. ఇప్పటికే సీఎం పదవి బీజేపీకే దక్కనున్నట్లు ప్రచారం జరుగుతుంది. తాజాగా క్యాబినెట్ కూర్పుపైనా మహాయుతి కూటమిలో ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. అయితే, మంత్రిమండలిలో సగం బెర్తులు బీజేపీ దగ్గరే ఉంచుకోనున్నట్లు తెలుస్తుంది. ఇక, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు మూడు కీలక శాఖలతో పాటు 12 మంత్రి పదవులు దక్కనున్నాయని తెలుస్తుంది. కాగా, మహారాష్ట్ర మంత్రి మండలిలో గరిష్ఠంగా 43 మంది మంత్రులను నియమించుకునే ఛాన్స్ ఉంది. ఇందులో 20కి పైగా పదవులను భారతీయ జనతా పార్టీ తీసుకునేందుకు మహాయుతి కూటమి నేతల మధ్య అంగీకారం కుదిరినట్లు ఓ ఇంగ్లీష్ మీడియా కథనాలు ప్రచురించింది. శివసేన(షిండే)కు 13, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ పార్టీకి 9 క్యాబినెట్ సీట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టాక్. ఇక, కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వంలో షిండే వర్గానికి పట్టణాభివృద్ధి, ప్రజా పనుల అభివృద్ధి, జల వనరుల శాఖలను కేటాయించనున్నట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోదీ హత్యకు ప్లాన్ అంటూ బెదిరింపు కాల్.. అప్రమత్తమైన పోలీసులు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి హత్య బెదిరింపులు వచ్చాయి . ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్ కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

చూసి ముర్వలే

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 29 -11-2024



## గేమ్ ఛేంజర్ నుంచి కొత్త సాంగ్ పోస్టర్ రిలీజ్..
# మెలోడీ సాంగ్ రిలీజ్ ఎప్పుడంటే..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 28 :** గేమ్ ఛేంజర్ సినిమా నుంచి ఇప్పటికే రెండు మాస్ పాటలు, టీజర్ రిలీజ్ చేసి అంచనాలు పెంచారు. ఇప్పుడు మూడో పాట రిలీజ్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా గేమ్ ఛేంజర్ లో మూడో సాంగ్ అని అభిమానులను ఊరిస్తున్నారు. ఇప్పటికే చిన్న ప్రోమో విడుదల చేయగా అదిరిపోయింది అంటూ ఆ పాట వైరల్ అవుతుంది. గేమ్ ఛేంజర్ సినిమాలో నానా హైరానా.. అనే మెలోడీ సాంగ్ ను నేడు సాయంత్రం 6 గంటల మూడు నిమిషాలకు రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ అప్డేట్ ఇస్తూ కొత్త పోస్టర్ కూడా రిలీజ్ చేసారు. ఈ పోస్టర్ లో చరణ్, కియారా చాలా రిచ్ లుక్ లో కనిపిస్తున్నారు. దీంతో ఫ్యాన్స్ ఈ పాట కోసం ఎదురుచూస్తున్నారు. ఇక ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా తమన్ సంగీత దర్శకత్వంలో శ్రేయ గోషాల్, కార్తీక్ పాడారు. ఈ పాటకు బాస్కో మార్టిన్ మాస్టర్ స్టెప్పులు కంపోజ్ చేసారు. గేమ్ ఛేంజర్ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న రిలీజ్ కానుంది. ఈ పాటను తెలుగు, తమిళ్, హిందీలో రిలీజ్ చేయనున్నారు.

## ఇంకా అండర్ గ్రౌండ్‌లోనే ఆర్జీవీ..
# ఏపీ పోలీసుల ముమ్మర గాలింపు



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 28 :** ఓవైపు కేసుల మీద కేసులు.. మరోవైపు పోలీసుల గాలింపు.. ఇంకోవైపు కోర్టులో వరుస పిటిషన్లు.. డైరెక్టర్ ఆర్జీవీ విషయంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న హైడ్రామా ఇది. చిక్కడు.. దొరకడు.. అన్నట్టుగా ఉంది ఆర్జీవీ వ్యవహారం. డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. నాలుగు రోజులుగా వర్మ అజ్ఞాతంలో ఉన్నారు. మరోవైపు బెయిల్ పిటిషన్‌ను నేడు హైకోర్టులో మెన్షన్ చేశారు వర్మ లాయర్ ఇప్పటికే రిట్ పిటిషన్ దాఖలు చేశారు ఆర్జీవీ. రాజ్యాంగ విరుద్ధంగా తనపై కేసులు పెడుతున్నారని ఆర్జీవీ పిటిషన్ వేశారు . తనపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు ఆర్జీవీ. వర్మ ఇంటి దగ్గరకు ఒంగోలు పోలీసులు వచ్చినప్పటి నుంచి ఆయన అజ్ఞాతంలో ఉన్నారు. అయితే ఆర్జీవీ మీద వరుసగా పలు స్టేషన్లలో కేసులు నమోదవుతూనే ఉన్నాయి. మరోవైపు ఆయన కోర్టులను ఆశ్రయిస్తూనే ఉన్నారు. కానీ వర్మ అజ్ఞాతం మాత్రం వీడటం లేదు. తాజాగా ఏపీ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసిన దర్శకుడు రాం గోపాల్ వర్మ. ఒకే పోస్ట్ విషయంలో తనపై అనేక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వర్మపై మూడు జిల్లాల్లో వర్మపై కేసులు నమోదయ్యాయి. దీంతో వర్మ కోర్టును ఆశ్రయించారు. ఇకపై తన మీద పోలీసు స్టేషన్లలో ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా వేరు వేరు చోట్ల అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని పిటిషన్‌లో వర్మ పేర్కొన్నారు.



## మతిపోగొట్టేలా దేత్తడి... హాట్ హాట్‌గా హారిక హంగామా

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 28 :** సోషల్ మీడియాలో హవా నడిపించే బ్యూటీల్లో దేత్తడి హారిక రూటే సపరేటు. తన తీరుతోనే హాట్ లేడీగా యూత్ గుండెల్లో చోటు సంపాదించిన ఈ బ్యూటీ.. సోషల్ మీడియాలో అందాలు వడ్డిస్తూ తెగ హంగామా చేస్తోంది

## కేరళలో మీరిచ్చిన గ్రాండ్ వెల్‌కమ్ జీవితంలో మరిచిపోలేను..
# అల్లు అర్జున్ ఎమోషనల్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 28:** పుష్ప-2 ది రూల్ ఇప్పుడు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రమిది. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూడబోతున్నారు. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవబోతుంది. ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో అత్యున్నతంగా హై బడ్జెట్‌తో నిర్మించారు. డిసెంబరు 5న చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్ర ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. అంతేకాదు ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి ఈవెంట్ సన్సేషన్ అవుతుంది. ఇటీవల బీహార్‌లోని పాట్నాలో జరిగిన పుష్ప-2 ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలిచింది. చెన్నయ్‌లో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలుకుతున్నారు. తాజగా ఈ చిత్రం మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఈ వేడుకలో ఐకాన్‌స్టార్ అభిమానులు ఎంతో సందడిగా కనిపించారు. ఈ సందర్భంగా.. అల్లు అర్జున్ మాట్లాడుతూ ' థ్యాంక్యూ కేరళ. మీ అడెంప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేనిది. గత 20 ఏండ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహాద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారన్నారు.



## చీరలో ఎంత అందంగా ఉందమ్మా.. ఫరియా అబ్దుల్లా పోజులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 28 :** హీరోయిన్ ఫరియా అబ్దుల్లా తాజాగా ఇలా చీరలో హాట్ హాట్ ఫోజులతో అలరిస్తూ ఫొటోలు షేర్ చేసింది. ఇవి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



## వలపుల వయ్యారాలతో.. మైమరిపిస్తూ అవ్నీత్ కౌర్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 28:** లేలేత అందాలతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తోంది అవ్నీత్ కౌర్. అందాల వడ్డింపులో ఈ భామ ఏ మాత్రం తగ్గడం లేదు. బుల్లితెరతో పాటు వెండి తెరపై కూడా తన నటన, అందచందాలతో అభిమానులను అలరిస్తోంది. సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది. తాజాగా షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.

## ఇన్నర్ వేర్‌లో... శ్వేతా తివారి
# పరువాలు



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 28:** నటి శ్వేతా తివారీ నాలుగు పదుల వయసు లో ముగ్గురు పిల్లల తల్లి అంటే ఎవరు నమ్ముతారు? కసౌతి జిందగీ కే అనే హిట్ షోలో 'ప్రేర్ణ' పాత్రకు ప్రసిద్ధి చెందిన ఈ నటి, తరచూ తన చిత్రాలను సోషల్ మీడియాలో వదులుతూ అందరినీ ఖుషీ చేస్తోంది.. తాజాగా శ్వేత తన ఇన్‌స్టాగ్రామ్ ఇన్నర్ వేర్ లో తన పరువాలను ప్రదర్శిస్తూ ఫోటోలను షేర్ చేసింది.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.

**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com